# 4

# పరిశుద్ధాత్మ ఆదరణ

## (యోహాను 14)

*"నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను, అనగా సత్య స్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును లోకము ఆయనను చూడదు, ఆయనను ఎరుగదు గనుక ఆయనను పొందనేరదు; మీరు ఆయనను ఎరుగుదురు. ఆయన మీతో కూడా నివసించును, మీలో ఉండను. మిమ్మును అనాథలుగా విడువను, మీయొద్దకు వత్తును" (16–18 వచనాలు).*

యేసు వెళ్ళిపోవుచున్నానని ఆయన అపొస్తలులకు తెలియజేసిన తర్వాత, వెంటనే పరిశుద్ధాత్మను పంపుతానని వాగ్దానము చేసాడు. ఈ వాగ్దానము యేసు వారికి చెప్పిన దానంతటిలో అగ్రస్థానంలో ఉన్నది మరియు మేడగదిలో అపొస్తలులకు యేసు చెప్పిన సందేశాలలో చేర్చబడినవాటిలో అది గొప్పది.

యేసు పునరుత్థానము తరువాత, ఆయన వెడలిపోయెను. పది రోజుల తర్వాత, పెంతెకొస్తు దినమున, దేవుని రాజ్యము వచ్చెను. ఆ చారిత్రక దినమున, బాప్తిస్మపు పరిమాణములో పరిశుద్ధాత్మను పొందారు. వెంటనే, లోకమంతట దేవుని రాజ్యమును వ్యాపింపచేసే కార్యమును అపొస్తలులు మొదలు పెట్టారు. వారి పని ఎంతో ప్రాథమికమైనది మరియు భారముతో కూడినది గనుక దానిని మహిమగల, మిగుల విలువగల మాటలలో సూచించారు. యేసు ముందుగా వారితో యిలా చెప్పాడు, "(ప్రపంచ) పునర్జన్మమందు మనుష్యకుమారుడు తన మహిమగల సింహాసనము మీద ఆసీనుడై యుండునప్పుడు నన్ను వెంబడించిన మీరును పండ్రెండు సింహాసనములమీద ఆసీనులై ఇశ్రాయేలు పండ్రెండు గోత్రముల వారికి తీర్పు తీర్చుదురు" (మత్తయి 19:28). పౌలు దేవుని గృహము ఈలాగు కట్టబడినదని వ్రాశాడు, "క్రీస్తు యేసు ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులు ప్రవక్తలు వేసిన పునాది మీద మీరు కట్టబడి యున్నారు" (ఎఫెసీయులకు 2:20). స్పష్టముగా, ఈ పునాది పని అపొస్తలులు చేయుటకు దైవికమైన ఏ కొరత లేకుండెను, దైవావేశపు మార్గదర్శకత్వపు, మరియు దానిని నెరవేర్చుటకు పరిశుద్ధ సహవాసము కొరత లేకుండెను.

ప్రత్యేకించి, యేసు చేసిన ఈ వాగ్దానము అపొస్తలులకు ఏమని అర్థమైయుండెను? దాని అర్థము మనకు ఏమైయున్నది? పరిశుద్ధాత్మద్వార వారికి ఆదరణ ఏమైయుండెను?

### దైవిక సహాయము

*మొదటిగా, దైవిక ఆదరణ ఆయన వారికి అనుగ్రహించాడు.* యేసు ఈలాగు చెప్పాడు, "నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణ కర్తను పంపును" (14:16ఎ). "ఆదరణకర్త" అను పదము పరిశుద్ధాత్మకు, ఆయన వచ్చుట గురించిన సంక్షిప్త సంభాషణలో రెండుసార్లు అన్వయించబడినది (14:16, 26). "ఆదరణ కర్త"కు గ్రీకు పదము *paraklēton,* 1 యోహాను 2:1లో యేసును గూర్చి వివరించినప్పుడు

వాడిన అదే పదము ఉపయోగించబడెను.

యేసు పరిశుద్ధాత్మను సూచించినప్పుడు "వేరొక ఆదరణ కర్త" అని సూచించాడు, యేసు ప్రదర్శించిన వంటి లక్షణములు గలవాడని సూచించాడు. యేసు అనుగ్రహించిన మార్గదర్శకత్వంలాంటి వాటినే కొన్నిటిని పరిశుద్ధాత్మ కూడ యిస్తాడు.

అపొస్తలులు పరిశుద్ధాత్మ సహాయంలేకుండ అపూర్వమైన పనిని చేయలేరు. అధిక మహాత్యంగల, ఎక్కువ దైవికమైన, మరియు అధిక నిత్యమైన దేవుని రాజ్యములోని వారి కార్యములు చేయుటకు మానవ శక్తివలన మాత్రమే వీలుకానిది. క్షణిక దృష్టిలోనే, వారు చేయుటకు క్రీస్తు యిచ్చిన పని చాలా పెద్దదని అపొస్తలులు చూడగలిగారు. వారికంటె బలవంతుడైన ఎవరో ఒకరి సహాయము వారికి అవసరమైయుండెను. పరిశుద్ధాత్మ వారికి అవసరమైన సహాయకుడని క్రీస్తు వారికి అభయమిచ్చాడు.

## స్థిరమైన ఉనికి

*దానితో పాటు, స్థిరమైన ఉనికిని ఆదరణగా పరిశుద్ధాత్మ అపొస్తలులకు తీసుకొనివస్తాడు.* యేసు ఈలాగు వాగ్దానము చేశాడు, "నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణ కర్తను మీకనుగ్రహించును" (14:16ఎ). ఆయన వారికి ఇలాగు చెప్పుచున్నాడు, "ఇప్పటినుండి మీరు ఈ ఆదరణను పొందుతారు" యేసు మాటలు స్పష్టంగా ఉన్నాయి: "మిమ్మును అనాథలనుగా విడువను, మీయొద్దకు వత్తును" (14:18).

ఆత్మ వారిలో ఉండును మరియు కొంతవరకు, యేసు స్థానమును తీసుకొంటాడు. ప్రభువు వారి అనుచరులకు, "మీయొద్దకు వత్తును" (14:18) అని చెప్పాడు. అనగా పరిశుద్ధాత్మ అనే మరొకాయన ద్వారా ఆయన ఉంటాడని అర్థము.

గతించిన మూడు సంవత్సరములనుండి అపొస్తలులు యేసు వ్యక్తిగత ఉనికి పై ఆనుకొనియుండిరి. ప్రభువు వారితో ఉంటే, చావుకూడా వారిని బాధించదని వారు విశ్వాసముంచిరి. లాజరును బ్రతికించుటను వారు చూచియుండిరి. గలిలయ సముద్రములోని తుఫానును ఆయన నిమ్మళపరచుటను చూచారు. దురాత్మలను వెళ్ళగొట్టుట మరియు జన సమూహములను పోషించుట వారుండి చూచారు. యేసుతో అలాంటి అనుభవము కల్గియుండి యుండుటవలన వారి యొద్దనుండి యేసు వెడలిపోవుట హృదయవేదన కలిగించింది. బహుశ, ఆయన లేని జీవితమును వారు ఊహించలేకుండియుండవచ్చును.

## దైవప్రేరితమైన నడిపింపు

*మూడవది, దైవప్రేరితమైన నడిపింపు ఆదరణను పరిశుద్ధాత్మ వారికి అందించును.* యేసు పరిశుద్ధాత్మను "సత్య స్వరూపియైన ఆత్మ" (14:17) అని సూచించాడు. ఆయన ఇంకనూ "ఆదరణ కర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును" (14:26). పరిశుద్ధాత్మ సహాయము రెండు రకాలుగా ఉండును, వారు ఏమి విన్నారో వెనుకకు చేరి వారు ఏమి నేర్చుకొనియున్నారో వాటిని జ్ఞాపకమునకు తెచ్చుకొన గలరు మరియు ముందుకు చేరుకొని అదనపు సత్యాన్ని కల్గియుండగలరు. వారు దేని కొరకు పిలువబడ్డారో దానికి అనగా బోధించుట మరియు ప్రకటించేటట్లు పరిశుద్ధాత్మ వారిని నడిపించుతాడు.

దేవుని వలన మనము సత్యమును కల్గియున్నాము అనేది తిరిగి ఆభయమునిచ్చునట్లుగా తెలుసుకొనుట కంటే మరేదియు లేదు. అపొస్తులులకు ఈ అభయము కావలసి యుండెను, మరియు మనకు కూడ ఆలాగే కావలసి యున్నాది. దైవావేశం ద్వారా, అపొస్తులులకు సత్యమును అనుగ్రహించాడు, దైవావేశమువలనను వ్రాయబడిన రచనలను అధ్యయనము మరియు వాటిని వినయపూర్వకముగా గైకొనుట ద్వార, మనకు సత్యము తెలియజేయబడుతుంది. మనము దేవుని సత్యమందు నిలిచి యున్నప్పుడు మనము పరిశుద్ధాత్మ ఆదరణ మీద నిలుస్తాము.

**అమోఘంగా కొనసాగునది**

*నాల్గవది, అమోఘమైన నిరంతరమైన ఆదరణను పరిశుద్ధాత్మ వారికి యిస్తాడు. పరిశుద్ధాత్మ* అపొస్తులుల ద్వారా ఇంతకుమునుపే పని చేస్తున్నాడు. యేసు వారితో ఇలా చెప్పాడు, "మీరు ఆయనను ఎరుగుదురు, ఆయన మీతోకూడా నివసించును, మీలో ఉండును" (14:17బి). వారు ఆయనను యేసు జీవితములో చూచారు మరియు బోధించి, ఉపదేశించి మరియు ఆయన ద్వారా అద్భుతము చేశారు; కాని కొద్ది కాలంలో ఆయన వారి మీదికి వస్తాడు మరియు వారితో క్రైస్తవ యుగమంతా ఉంటాడు. పరిశుద్ధాత్మ బాప్తిస్మము ఎప్పుడు అపొస్తులుల మీదికి వచ్చునో, ఆప్పుడు పరిశుద్ధాత్మ వరములను ఇతరుల మీదికి పంపగలరు. ఈ పరిశుద్ధాత్మ వరములవలన సంఘము స్థిరపడుతుంది. ఇంకనూ తండ్రినుండి విమోచన వాగ్దానముగా ఈ పరిశుద్ధాత్మ ప్రతి క్రైస్తవులలో నివసిస్తాడు (అపొస్తులుల కార్యములు 2:38; 1 కొరింథీయులకు 6:19, 20), పరిశుద్ధాత్మ వ్యక్తిగతముగా అపొస్తులులలోను మరియు క్రైస్తవులందరిలోను మిగిలిన కాలమంతా నివాసము చేయును, యేసు ఎప్పుడుతండ్రి కుడి పార్శ్వమున కూర్చుండునో అప్పుడు పరిశుద్ధాత్మ యేసుని అనుసరించు వారి హృదయాలలో నివాసము చేయువలసివదే యుంటాడు.

**ముగింపు**

యేసు ఆయన మరణమునకు అపొస్తులులను సిద్ధపరచుచున్నప్పుడు, ఆయన వారికి గొప్ప వాగ్దానాలు చేశాడు. పరిశుద్ధాత్మను పంపుతానని వాగ్దానము చేశాడు, ఆయన ఆదరణ, సహాయమును, వ్యక్తిగత ఉనికిని, బయలుపరచుటను, మరియు నిలకడను వాగ్దానము చేశాడు. పరోక్షముగా, ఈ వాగ్దానపు నేరవేర్పు మనకు కూడ అందించబడినది. పరిశుద్ధాత్మ, మనలో నివసించుట ద్వార మరియు మనకు ఆందించిన ప్రత్యక్షత ద్వార, మనకు కావలసిన సహాయమును అందిస్తాడు. మన ప్రభువు వాగ్దానము చేసిన ఆత్మ గొప్ప వాగ్దానాలలో ఒకటిగా క్రైస్తవ యుగంలో నిలబడుతుంది.

---

*"పెంతెకొస్తను పండుగ దినము వచ్చినప్పుడు అందరు ఒక చోట కూడి యుండిరి. అప్పుడు వేగముగా వీచు బలమైన గాలివంటి యొక ధ్వని ఆకాశమునుండి అకస్మాతుగా, వారు కూర్చుండియున్న యిల్లంతయు నిండెను. మరియు అగ్ని జ్వాలలవంటి నాలుకలు విభాగింపబడినట్లుగా వారికి కనబడి, వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగ అందరు పరిశుద్ధాత్మతో నిండిన వారై ఆ ఆత్మ వారికి వాక్ శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి" (అపొస్తులుల కార్యములు 2:1-4).*

*“కావున గలిలయ సమరయ దేశములందంతట సంఘము క్షేమాభివృద్ధి నొందుచు సమాధానము కలిగియుండెను; మరియు ప్రభువు నందు భయమును పరిశుద్ధాత్మ ఆదరణయు కలిగి నడుచుకొనుచు విస్తరించుచుండెను” (అపొస్తలుల కార్యములు 9:31).*